# పంచాయతీ పాలన ఇలా నిర్వహించాలి..!

❖ నెలకోసారి గ్రామపంచాయతీ సమావేశం
❖ మూడు రోజుల ముందే ఎజెండా నోటీసు
❖ తీర్మానానికి మూడొంతుల మెజారిటీ



**దశ, జోగిపేట (అందోల్):** జిల్లాలోని 611 పంచాయతీల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. అయితే పంచాయతీల బాధ్యతలు, విధులు, నిధులు తదితర వాటిపై పాలకవర్గాల సభ్యులు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. పంచాయ తీరాజ్ చట్టం సెక్షన్ 46 (1) ప్రకారం నెలకు ఒకసారి గ్రామపంచాయతీ సమావేశాన్ని నిర్వ హించి సమస్యలు, అభివృద్ధిపై చర్చించాలి. గ్రామ సభలతోపాటు పంచాయతీ పరిధిలో 4 రకాల సమావేశాలు నిర్వహిస్తారు. సాధారణ సమావేశం నెలకు ఒకసారి విధిగా నిర్వహిస్తారు. అలాగే సర్పంచ్ అనుమతితో అజెండా నోటీసులను సమావేశానికి 3 రోజుల ముందుగా వార్డు సభ్యులకు అందజేయాల్సి ఉంటుంది.

**అజెండా అంశాలపై చర్చ..**
పంచాయతీ పరిధిలోని మొత్తం సభ్యుల్లో కనీసం మూడొంతుల మంది సభ్యులు హాజరై గ్రామాభివృద్ధికి చేయాల్సిన పనులపై తీర్మానాలు చేస్తారు. ఏదైనా ఎమర్జెన్సీ విషయం పై చర్చించాల్సి ఉంటే అత్యవసర సమావేశానికి ఒక రోజు వ్యవధిలో అజెండా నోటీసులు అం దించాలి. అయితే తప్పనిసరిగా మూడొంతుల మంది సభ్యులు హాజరుకావాల్స ఉంటుంది. ఇందులో అజెండా అంశాలను చర్చిస్తారు. 10 రోజుల ముందుగానే నోటీసు.. పాలకవర్గ సభ్యుల అభ్యర్థన మేరకు నిర్వహించే సమావేశామే అభ్యర్ధన సమావేశం. ఇందులో కూడా పాలకవర్గం మొత్తం సభ్యుల్లో మూడొంతుల మంది ఎప్పుడు, ఎందుకు సమావేశం కావాలని కోరుతున్నారో తెలుపుతూ 10 రోజుల ముందుగానే నోటీసు ఇవ్వాలి. సభ్యుల కోరిక మేరకు సర్పంచ్ సమావేశం నిర్వహిస్తారు.

**సర్పంచ్ బాధ్యతలు..**
గ్రామ సభలకు సర్పంచ్ అధ్యక్షత వహించాలి. ఒకవేళ సర్పంచ్ అందుబాటులో లేకపోతే ఉపసర్పంచ్ అధ్యక్షత వహించాల్సి ఉంటుంది. ఇందులో గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామసభల తీర్మానాలతో జరిగే పనులను పర్య వేక్షించాలి. అలాగే రోజూ వారి కార్యాలయం నిర్వహణ, ప్రభుత్వం ఆమోదించిన మేరకు నిధులు ఖర్చుచేసే అధికారం సర్పంచ్కు ఉం టుంది. పంచాయతీ కార్యదర్శి కార్యకలాపాలపై సర్పంచ్కు పరిపాలన పరమైన అధి కారం ఉంటుంది. సర్పంచ్ గ్రామంలోని అభివృ ద్ధి కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన నిధుల విడుదలకు చెక్ పవర్ ఉంటుంది. సర్పంచు ప్రభుత్వం ప్రతీనెల రూ.6,500 వేతనం అందిస్తుంది. ప్రజలకు సురక్షిత తాగు నీరు అందించడంతో పాటు వాటర్ ట్యాంకుల శుభ్రం, పైపులైన్ల లీకేజీలు ఎప్పటికప్పుడూ అరికట్టాలి. మురుగు డ్రెయినేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టిని సారించి సమస్యలను పరిష్క రించాలి. ఉపాధిహామీ పథకాన్ని సమన్వయం చేసుకోవడంతో పాటు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలి. అలాగే మౌలిక వసతుల కల్పన, ప్రాథమిక వైద్యం అందేలా ఏర్పాట్లు చేయాలి.

**కేంద్ర ఆర్థికసంఘం నిధులు ఇలా**
పల్లెల అభివృద్ధికి కేంద్ర ఆర్థికసంఘం నిధులు విడుదలవుతాయి. అయితే కేంద్రం ఈ నిధులను జనాభా ప్రాతిపదికన మంజూరు చేస్తుంది. నెలకు ఒక్కో వ్యక్తికి రూ.80 నుంచి రూ.90 చొప్పున తలసరి నిధులు కేటాయిస్తుంది. ఈ నిధులను ప్రతీ మూడు నెలలకొకసారి, ఏడాదికి నాలుగు విడతలుగా పంచాయతీలకు అందు తాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం జనాభా ప్రాతిపదికన నిధులు ఇవ్వాల్సి ఉంటుంది.

**ఉపాధిహామీ పథకం**
గ్రామపంచాయతీల పరిధిలో చేపట్టాల్సిన పనుల కోసం కేంద్రం ఉపాధి హామీ నిధులు మంజూరు చేస్తుంది. కూలీలు చేసే పనులకు 60 శాతం, 40శాతం మెటీరియల్ నిధులు కేటా యిస్తుంది. అదే విధంగా పంచాయతీ పరిధిలో వివిధ రకాల పన్నులు వసూలు చేస్తారు. ఇం టి, గృహ నిర్మాణ అనుమతుల కోసం చెల్లించే పన్నులు, ఆస్తిమార్పిడి, కుళాయి. గ్రంథాలయ, స్థానికంగా లభించే వనరుల పన్ను వంటి వాటితో ఆదాయం సమకూర్చుకోవాల్సి ఉంటుంది.

---

## సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో నిర్వహించిన జాతీయ రహదారి భద్రతా ప్రతిజ్ఞ



**దశ, సంగారెడ్డి :** జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవం సందర్భంగా శుక్రవారం నాడు పట్టణంలోని స్థానిక శాంతినగర్ లో గల సెయింట్ ఆంథోనీస్ విద్యార్థులచేత అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి స్రవంతి రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు .రహదారి భద్రత ఒక బాధ్యత మాత్రమే కాదు ,ఇది ఒక సామాజిక కర్తవ్యం అని నమ్ముతూ నేటి బాలలే రేపటి పౌరులని ఉద్దేశంతో విద్యార్థులకు తమ వంతు భద్రత విషయాలను తెలియజేసి ,వారిని మేలుకొలిపారు. ప్రతి సంవత్సరం జనవరి 1 నుండి 31వ తేదీ వరకు ఒక నెల రోజులు ఇలాంటి మాసోత్సవాలు జరుగుతాయని ప్రతి ఒక్కరు రహదారిపై వెళ్లేటప్పుడు రోడ్డు భద్రతను పాటించాలని కొన్ని ముఖ్యమైన విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి సంవత్సరం ఎన్నో కుటుంబాలు రోడ్లపాలు అవుతున్నాయని వారు తమ సందేశాన్ని వెలువరించారు. ఆంథోనీస్ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ ఈ. విజయ కుమార్ రెడ్డి అకాడమీ డైరెక్టర్ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఈ.అరుణారెడ్డి పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ప్రదీప్ లక్కిశెట్టి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .ఇట్టి ఈ కార్యక్రమం సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల అధినేత సలోమోన్ రెడ్డి ఆశీస్సులతో కొనసాగింది.

---

## రక్తదానానికి యువత ముందుకు రావాలి

❖ బండారు దత్తాత్రేయ



**దశ, ఓయూ:** అత్యవసర పరిస్థితుల్లో రక్తం దానం చేసి ప్రాణాలు కాపాడేందుకు యువత ముందుకు రావాలనీ, రక్తదాతలే నిజమైన ప్రాణదాతలు అని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఈ మేరకు బిజేపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామ్మందర్రావు సతీమణి సావిత్రిబాయి 62వ జయంతిని పురస్కరించుకుని నారపరాజు సావిత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యునిటీ హాల్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి దత్తాత్రేయ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. దాదాపు 100 మందికి పైగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదాతలకు నాయకులు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీకచంద్రారెడ్డి, డిప్యూటీ మేయర్ ఎం. శ్రీలతశోభన్రెడ్డి, బిజేపి నాయకురాలు మాధవీలత, తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ డా.పి. మోహన్రావు, సెక్రటరీ రామ్మోహన్రెడ్డి, నరసింహ్మారెడ్డి, భుజంగరావు, ఫౌండేషన్ చైర్మెన్ నారపరావు అవనీష్, సెక్రటరీ ఆముక్త, బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## కృష్ణానదిని నమ్ముకొని బ్రతుకుతున్న మమ్మల్ని వెళ్ళగొట్టేలా చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలి

❖ రాజకీయాల కోసం మా కుటుంబాలను రోడ్డున పడవేయవద్దు.



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** పులిచింతల ప్రాజెక్టు ప్రాంతంలో ఉన్న కృష్ణా నదిని నమ్ముకొని జీవిస్తున్న మమ్మల్ని ఆంధ్ర ప్రాంతం వెళ్లాలంటూ చేస్తున్న ప్రయత్నాలను మానుకోవాలని చింతలపాలెం మండలం రేబల్లె గ్రామ మత్స్యకారులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో వినతిపత్రం అందజేసి అనంతరం కలెక్టరేట్ ఆవరణలో విలేకర్లతో వారు మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా పులిచింతల ప్రాజెక్టు ప్రాంతంలో కృష్ణా నదిని నమ్ముకుని మేము మా కుటుంబ సభ్యులు చాపలను పట్టుకొని జీవిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్నిమత్స్యకారుల గుర్తించి లైసెన్సులు కూడా అందజేసింది అన్నారు. ప్రతి సంవత్సరం లైసెన్సులను రెన్యువల్ చేసే అవకాశం కూడా కల్పించిందని ఆ విధంగానే రెన్యువల్ కూడా చేసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో వనిత, మత్స్య కార్మికులు పెద్ద పోచయ్య, ప్రసాద్, యాకూబ్, చిన్న పోశయ్య, మహాలక్ష్మి, మేరీ, సురేష్, మరియమ్మ, మహేష్, మేరీ, జ్యోతి, నాగమణి, నాగరాజ్, గంగాభవాని లాజర్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రభుత్వ పాఠశాలలో న్యూ ఇయర్ వేడుకలు



**దశ నడిగూడెం :** నడిగూడెం మండలం సిరిపురం ప్రాథమిక పాఠశాల2 నందు శుక్రవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బుర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యార్థులు కొత్త ఆలోచనలు, కొత్త నడవడిక,విద్య పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి,మంచి భవిష్యత్ కోసం అహర్నిశలు కష్టపడి చదివి,మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వి.జ్యోతి, కె.సుజాత,అంగన్వాడీ టీచర్ కె.శైలజ,పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

## కొండపై వర్తక వ్యాపార సముదాయాల్లో నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలి




**దశ, యాదగిరిగుట్ట:** పట్టణ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశిస్తూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట కొండపైన వర్తక సంఘం పేరుతో ఎన్నో ఏండ్లుగా వర్తక వ్యాపారాలు కొనసాగిస్తూ కేవలం కొద్ది మంది చేతికే పరిమితమై మిగతా నిరుద్యోగులకు ఉపాధి దొరకకుండా పోతుంది అన్నారు. కేవలం 10000 రూపాయల జీతానికి నిరుద్యోగ యువకులు రోజు హైదరాబాద్ వెళ్లి వస్తున్నారు. దేవస్థాన అభివృద్ధిలో భాగంగా ఎంతోమంది ఇండ్లు ప్లాట్లు భూములు కోల్పోయిన వారికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అయితే వర్తక సంఘంలో ఉన్నటువంటి వ్యాపారులు ఎన్నో ఏండ్లుగా టెండర్ వేయకుండా వ్యాపారాన్ని కొనసాగిస్తూన్నారని వారు ఆరోపించారు. అయితే ఈ షాపులను రద్దు చేస్తూ దాంట్లో ఉన్నటువంటి నిజమైన పేదలకు న్యాయం జరిగేలా అలాగే కొత్తవారికి అవకాశం కల్పిస్తూ, స్థానిక నిరుద్యోగులకు షాపులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు కోల్పోయిన వారికి కొంత శాతం కేటాయించేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దీని ద్వారా దేవస్థానం కి ఆదాయం పెరగడమే కాకుండా ఎంతో మంది నిరుద్యోగ యువకులకు ఉద్యోగం కల్పించినట్లు అవుతుంది అని అభిప్రాయపడ్డారు. గ్లోబల్ టెండర్ విషయంలో ఎక్కువగా స్థానికేతరులను ఎమ్మెల్యే ,ఎంపీ లెటర్ తో నియామకం చేసి స్థానికులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వర్తక సంఘం సభ్యులకు ఒకటి తెలియజేస్తా ఉన్నాం. మీ ఊకదంపుడు బెదిరింపులకు ఎవడు భయపెట్టోడు లేడు ఇక్కడ ప్రజలకు న్యాయం కోసం వాళ్ళ ఉద్యోగ ఉపాధి కల్పన కోసం మా పార్టీ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల చంద్రమౌళి, మండల మాజీ అధ్యక్షులు గుంటుపల్లి సత్యం ,పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజు నరేష్ ,జిల్లా భానుచందర్ ,కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్ ,సురేష్ సీనియర్ నాయకులు తాళ్ల భాస్కర్ రెడ్డి ,రంగసత్యం ,భువనగిరి శ్యాంసుందర్ ,బందారం మల్లేష్ గౌడ్ ,నంగునూరు బాలరాజు ,రాజిరెడ్డి ,బోడ బుచ్చిబాబు ,అజయ్ ,ప్రశాంత్ ,వంశీ ,విజయ్ ,లక్ష్మణ్ ,నవీన్ ,ఆకుల దేవేందర్ ,సాయి ,వంగ శ్రీకాంత్, బొజ్జ శివ ,నిఖిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

---



## ప్రధాన రహదారి మరమ్మతులు వెంటనే చేపట్టాలి

❖ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

**దశ, తుంగతుర్తి:** తుంగతుర్తి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి మరమ్మతులను తక్షణమే చేపట్టాలని తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల గాంధీ విగ్రహం నుంచి కోర్టు వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు మూడు నెలల క్రితం రోడ్డును త్రవ్వి సన్న కంకర పోసి వదిలేయడంతో, ప్రస్తుతం వాహనాల రాకపోకల వల్ల తీవ్రంగా దుమ్ము లేచి ఇరుపక్కల ఇళ్లలో, దుకాణాల్లో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాదచారులపై దుమ్ము పడడంతో పాటు కళ్లలోకి వెళ్లి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.ఇప్పటికే పలుమార్లు ప్రజాప్రతినిధులు నిరసనలు తెలిపినా అధికారులకు స్పందన లేకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, కేతిరెడ్డి గోపాలరెడ్డి, సర్పంచ్ చింతకుంట్ల మనోజ్, నాయకులు చింతకుంట్ల సురేష్, గోపగాని రమేష్, గోపగాని వెంకన్న, రాజేష్, విజయ్ తదితరులు, మహిళలు పాల్గొన్నారు.

---

## రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో క్రీడా సంబరాలు

❖ నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం..

**దశ నలగొండ:** నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నాగార్జునసాగర్ నియోజకవర్గంలో క్రీడాభిమానులకు ఉత్సాహాన్ని నింపేలా నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ను వి ఆర్ ఎస్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న ఈ క్రికెట్ టోర్నమెంట్కు మాజీ జడ్పిటిసి కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, వైస్ రాజా ప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరై టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇలాంటి టోర్నమెంట్లు దోహదపడతాయని పేర్కొన్నారు. కుందూరు రఘువీర్ రెడ్డి ప్రజాసేవా దృక్పథాన్ని గుర్తుచేస్తూ, ఆయన జన్మదినోత్సవాన్ని క్రీడా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందకరమని తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి జట్లు పాల్గొననున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. టోర్నమెంట్ అంతటా క్రీడాస్ఫూర్తి, స్నేహభావం, ఐక్యత ఉట్టిపడేలా కార్యక్రమాలు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈర్ల రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ఈర్ల రాంబాబు, రామకృష్ణారెడ్డి, మద్దూకూరి రాంబాబు, ఓబీసీ నాయకులు జంగయ్యతో పాటు పలువురు , యువ నాయకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



---

## తుంగతుర్తి తాసిల్దార్ కార్యాలయంలో రైతుల ధర్నా

❖ అక్రమంగా పట్టా చేసిన తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని రైతుల వేడుకోలు



**దశ, తుంగతుర్తి:** రావులపల్లి గ్రామంలో గత కొంతకాలంగా రైతుల ఆధీనంలో ఉన్న భూములను స్థానిక తాసిల్దార్ అక్రమంగా పట్టా చేశారని ఆరోపిస్తూ, శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట రావులపల్లి బాధిత భూముల రైతులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం టిఆర్ఎస్ నాయకులు సిపిఎం పార్టీ నాయకులు రైతులకు సంఘీభావం వ్యక్తం చేసి పలువురు మాట్లాడారు. గ్రామంలో 25 సంవత్సరాల క్రితం కొన్న భూములు, నేడు గ్రామానికి చెందిన సౌజన్య రెడ్డి దౌర్జన్యంతో, తమ వద్ద నుండి, బెదిరింపులకు గురి చేస్తూ ,భూముల పట్టా మార్పిడి కార్యక్రమం చేపట్టినట్లు ఆరోపించారు. రావులపల్లి గ్రామంలో దళిత రైతులపై జరుగుతున్న సంఘటన పట్ల జిల్లా కలెక్టర్ తేజస్ నందనల్ పవర్, జిల్లా ఎస్పీ నర్సింహ పూర్తిస్థాయిలో విచారణ జరిపి, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటికొండ సీతయ్య బుర్ర శ్రీనివాస్, గుండ గాని రాములు గౌడ్, , రావులపల్లి సర్పంచ్ చింతకుంట్ల మనోజ్, గోపగాని రమేష్ గౌడ్, , రావులపల్లి రైతులు పాల్గొన్నారు.

---

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్




❖ లారీ సీజ్,రిమాండ్ కు తరలింపు

**దశ, ఎల్లారెడ్డిపేట :** ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బిల్లాల్ జిల్లా, మహబూబా పూర్ గ్రామానికి చెందిన రాహుల్ కుమార్ యాదవ్ అనే వ్యక్తి లారీ ని శుక్రవారం పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి, అట్టి లారీ డ్రైవర్ రాహుల్ కుమార్ యాదవ్ ను అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా మేజిస్ట్రేట్ 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్ కు పంపినట్లు తెలిపిన ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ కే రాహుల్ రెడ్డి. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

Printed and Published by B. Kalpana on behalf of Kalpana Publications.
Printed & Published at Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy- 50105. Editor: B. KALPANA, RNI Reg No. TGTEL/25/A4195.